నవతెలంగాణ

మహబూబ్‌నగర్

1

శుక్రవారం 11 ఆగస్టు 2023



స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి..



మహబూబ్ నగర్ : తమ సమస్యలు పరిష్కరించాలని గత 46వ రోజుగా కావస్తున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని స్కూల్ స్వీపర్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రికి విన్నవించారు. గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను కలెక్టర్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలగౌడ్, రాష్ట్ర అధ్యక్షులు ఘటన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ సీపర్లు రిలే నిరా దీక్షలు చేస్తుంటే పట్టించు కోవడంలేదని అన్నారు. నెలకు 1623 మరికొందరికి 4 వేలు రూపాయలు కుటుంబం ఎలా గడుస్తాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ స్లీపర్లకు నెలకు రూ.27,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర శాఖ మంత్రులు మీ సమస్య పైన గవర్నర్కు వివరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గౌరవ అధ్యక్షులు విజయ కుమార్, జిల్లా. అధ్యక్షులు ఎస్ చంద్రాయుడు, హన్వాడ వెంకటమ్మ దేవరకద్ర జయమ్మ భీమయ్య శివమ్మ ఆంజనేయులు గౌడ్ నర్సింగ్ గౌడ్ మన్యమయ్య ఈరన్న ఇస్తరయ్యా పెంటయ్య లక్ష్మయ్య లక్ష్మమ్మ ఈరన్న నాగమణి లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి పేరు తెచ్చే విధంగా పనిచేయండి : మంత్రి

మహబూబ్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వంలో కొ త్తగా నియమించబడుతున్న ఉద్యోగులు ప్రభు త్వానికి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రిశ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జరిగిన వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన 500 మంది వీఆర్ఏలకు శాఖల ఆర్డర్స్, 34మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ఆర్డర్స్ అందించారు. అనంతరం మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ఉద్యోగులు వారి తల్లిదండ్రులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, కలెక్టర్ జీ. రవి నాయక్, ఎస్పీ నరసింహ, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే



బాలానగర్ : గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి, జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సీ.లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. దేశానికి పల్లెలే పట్టుగొమ్మలన్న మహాత్ముడి కలలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రాజీ లేకుండా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.తెలంగాణాలో గతంలో 8,670 గ్రామ పంచాయతీలు ఉండేవి.. పరిపాలనా సౌలభ్యం కోసం సీఎం కేసీఆర్ వాటిని 12,769కి పెంచారన్నారు. 2,800 తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దినట్లు వివరించారు. దేశంలో ఉత్తమ పంచాయతీలుగా ఎన్నిక కాబడిన ఎక్కువ పంచాయతీలు మన రాష్ట్రం నుంచే ఎన్నికైనట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముందుగా ఎమ్మెల్యేను గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, పలువురు నాయకులు, పలు పార్టీల నాయకులు, యువకులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీల, జెడ్పీటీసీ కాత్రావత్ మోహన్ నాయక్ , డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, జీసీసీ చైర్మన్ వాల్యే నాయక్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని , మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రూప్- 2 పరీక్షను వాయిదా వేయండి



మహబూబ్ నగర్ : గ్రూప్ - 2 పరీక్షను వాయిదా వేయాలని పట్టణ కేంద్రంలో మెట్టుగడ్డ దగ్గర ఉన్న లైబ్రరీ ఎదుట గురువారం నిరుద్యోగులు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, నిరుద్యోగ పోరాట సమితి నాయకుడు జాన్సర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రూపు - 2 పరీక్షను వెంటనే వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో వెంట వెంటనే టెట్ ,ఎస్సై కానిస్టేబుల్ , గ్రూప్ -4 ,గ్రూప్ -1, గురుకుల , జేఎల్, డీఎల్, నోటిఫికేషన్లు రావడం వల్ల విద్యార్థులు, నిరుద్యోగులు ఏమి చదవాలని ఆలోచనలో పడ్డారని పేర్కొన్నారు. గ్రూప్- 2 పరీక్షకు సంబంధించిన సిలబస్ ఇంకా సరిగ్గా రాలేదని, తక్కువ సమయం ఉన్నందున నిరుద్యోగులు గ్రూప్ -2 పరీక్ష రాయడానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 3 నెలలు గ్రూప్ -2 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు రవి కుమార్ , ఎస్ ఎఫ్ ఐ నాయకులు భరత్, నందు, మణికంఠ, గ్రూప్ -2 రాస్తున్న నిరుద్యోగులు పాల్గొన్నారు.

పరీక్షను వాయిదా వేయండి..

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్ష



రాష్ట్ర ప్రభుత్వం ఏడు సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షను మూడు నెలల పాటు వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతి నిధి హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ శాఖల పరీక్షలు ఉన్నాయని తెలిపారు. గతంలోరాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అసెంబ్లీ సాక్షిగా మా ట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల మధ్య కాల వ్యవధి తప్పక ఉం డాలని ఆ విధంగా నిర్వహిస్తామని చెప్పిన మాట ఇప్పుడు ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఏడు సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ పరీక్ష కోసం 5 లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, వారికి అన్యాయం చేకుండా ప్రభుత్వం ఈ పరీక్షను 3 నెలల పాటు వాయిదా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కేబీఆర్ గౌడ, మీడియా సెల్ జిల్లా కన్వీనర్ బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు కలిసి మహా పడవ్‌లో భాగంగా 2వ రోజు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్పొరేట్ అనుకూల కేంద్ర బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నదని అన్నారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నారన్నారు. 2023- 24 కేంద్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తుల సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని అన్నారు. జీడీపీలో విద్య రంగానికి ఆరు శాతం, వైద్య రంగానికి రెండు శాతం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ,ఆదానిలకు కట్టబెడుతున్నారని వాపోయారు. 44 రకాల లేబర్ చట్టాలను నాలుగు కోడ్‌లను చేస్తుందన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్కమ్ టాక్స్ పరిధిలో లేని అసంఘటితరంగా కార్మికులకు చూ.7500 చెల్లించాలన్నారు. అసంఘటితరంగా కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యువిటీతో సహా యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీం ప్రవేశపెట్టాలన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్లకు, మధ్యాహ్నం భోజనం వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్యావసర సరుకుల ధరలు వస్తువులను తక్కువ ధరలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని అన్నారు.లేనిచో యావత్ దేశం మొత్తంగా కార్మికవర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే భూత్పూర్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన , ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ ఆయాలు,ఆశా వర్క ర్స్, గ్రామపంచాయతీ కార్మికులు కలిసి మహా పడావ్‌లో భాగంగా రెండవ రోజు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పుష్ప లత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వీ. కురుమూర్తి, ఆశా వర్కర్ల యూనియన్ మండల



అధ్యక్షురాలు యాదమ్మ, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు మైబు పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహసీల్దార్‌కి అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సీఐటీయూ పట్టణ నాయకులు జీ. రాజ్ కుమార్,మున్సిపాలిటీ కార్మికులు నరసింహులు, యాదమ్మ, కేశవులు, వెంకటేశ్, గ్రామపంచాయతీ వర్కర్స్ నారాయణ, రాఘవేందర్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు, కవిత, గౌసియా, కలవతమ్మ, రాజ్యలక్ష్మి,ఆశా వర్కర్ల యూనియన్ మండలాల నాయకురాలు మంజుల, దేవి, హరిత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్
- జాతీయ సపాయ కర్మశాల కమిషన్ చైర్మన్‌కు వినతి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని జాతీయ సపాయి కర్మశాల కమిషన్ చైర్మన్‌ను సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశానికి వచ్చిన జాతీయ సపాయి కర్మశాల కమిషనర్ వెంకటేశన్‌కు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ తరపున వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అనేక సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన పరిష్కరించడం లేదని ఆయన దృష్టికి తీసుకుపోయారు. కార్మికులలో 90 శాతం మంది ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. 20 సంవత్సరాలుగా ఈ కార్మికులు మున్సిపాలిటీలలో , శుభ్రత, డంపింగ్ యార్డ్ ఇలా మురికి పనులు చేస్తున్న ప్రభుత్వం వీరికి న్యాయం చేయడం లేదన్నారు. కార్మికులందరినీ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలోని పనిచేస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు, జాతీయ లేబర్ కోర్టులు సూచించినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం



లేదన్నారు. కనీసం రూ. 26 వేల వేతనం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలన్నారు. కార్మికుల హక్కులకు శాపంగా మారిన మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసే విధంగా ఆదేశించాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 1000 రూపాయల అదనపు వేతనం అన్ని రంగాల కార్మికులకు వర్తింప చేసే విధంగా ప్రభుత్వానికి తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్ర నరసింహులు, ఆకుల వెంకటేష్, విశ్వనందం బాలరాజు అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవనానికి భూమిపూజ

బాలానగర్ / రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కుతినేపల్లి గిరిజన గ్రామ పంచాయతీ భవనానికి దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. అభివృద్ధి ప్రదాత జడ్చర్ల ఎమ్మెల్యే .లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. రూ.20లక్షల నిధులతో రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి-బోడగుట్ట గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ జనరల్ ఫండ్ నిధులతో గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువనేత చించొడ్ అభిమన్యురెడ్డి మాట్లాడుతూ రాజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను తన సొంత డబ్బులతో సమకూర్చినట్లు తెలిపారు. చుక్కం పేట, దొడ్లపల్లి గ్రామాలలో తన సొంత నిధులతో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు ,మురుగు కాలువలు, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించినట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యానాయక్, అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ కాశన్న, ఉప సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి రాజు నాయక్,



పంచాయతీ కార్యదర్శి రాజేష్ రెడ్డి, వార్డు మెంబెర్స్ అంజమ్మ శేఖర్, మోహన్ దాస్, దొళి భాయి, సుధాకర్, రాంసింగ్, కిస్త్య నాయక్, అజీమొద్దీన్, అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, నర్సింహులు, గోవింద్, సయ్యద్ హమ్మద్, రూప్ సింగ్, ఆర్.సుధాకర్, జంగయ్య, సురేష్, వంశీ, మంజ్య, రాజు నాయక్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ల బతుకులు దుర్భరం

- మహబూబ్‌నగర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్



బాలానగర్ : జీతం తక్కువ.. పని భారం ఎక్కువ కావడంతో విధులు నిర్వహించలేకపోతున్నారని,అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్ల బతుకులు దుర్భరంగా మారాయని మహ బూబ్ నగర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అన్నారు. గురువారం సీఐ టీయూ ఆధ్వర్యంలో బాలానగర్ మం డల బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 22 సంవ త్సరాల నుంచి వెట్టిచాకిరి చేస్తున్నా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నెలకు రూ.26 వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పలుసార్లు ధర్నాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని అన్నారు. అందరికీ వేతనాలు పెంచుతున్నా..ఆశా వర్కర్లకు, అంగన్వాడీ టీచర్లకు వేతనాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ంలోని అంగన్వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్: మండ లంలోని నర్సింగ్ తాండ గ్రామ పంచా యతీలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన దేపల్లి సత్తయ్య(43) అనారో గ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీ ఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి బాధిత కుటుంబానికి సంతాపం తె లిపి, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5000/- లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి మహిపాల్, వార్డ్ సభ్యులు లక్ష్మయ్య, యాదయ్య, చెన్నయ్య, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము చెన్నయ్య, జంగయ్య, అంజయ్య, చెన్నయ్య, నర్సిములు, యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ధర్నా



గండీడ్ : మండల కేంద్రంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు, ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరుతూ విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం అరుణ మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పద్మ,రేణుక, యాదమ్మ, జ్యోతి, సుగుణ, వాణి, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ బంధు చెక్కుల పంపిణీ

గండీడ్ : మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 70 బీసీ బంధు సంబంధించి లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మధ్యాహ్నం 3 గంటలకు లబ్ధిదారులకు అందజే యనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులు సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



మహబూబ్ నగర్ : యూటీఎఫ్ ఆవిర్భవించి 49 సంవత్సరాలు పూర్తి చేసుకొని 50వ సంవత్సరంలోకి అడుగు పెట్టామని మాజీ జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు కే.రామదాస్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్‌లోని యూటీఎఫ్ కార్యాలయం వద్ద ఉద్యమ పతకావిష్కరణను నిర్వహించారు. ఈ సందర్భంగా టీ ఎస్. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటేష్, కె. రవి కుమార్‌లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాలు, ప్రాంతాలు, యాజమాన్యాలు, కేటగిరీల వారీగా ఉన్న సందర్భంలో పాఠశాల ఉపాధ్యాయులందరినీ కలుపు కుని, ఉపాధ్యాయులందరికీ ఒక ఉమ్మడి వేదిక ఉండాలనే విశాల దృక్పథంతో, ఒక చారిత్రక అవసరంగా అధ్యాయనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో 10.08.1974 లో ఆవిర్భవించి, దినదినాభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు.తెలంగాణ లో టీ. ఎస్. యూటీఎఫ్ గా ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి.లక్ష్మయ్య పోరాట వారసత్వంతో తెలుగు రాష్ట్రాలలో ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కార దిక్సూచిగా, ఐక్య ఉద్యమాల చుక్కాని గా వెలుగొందుతున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 49 వసంతాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 50వ వసంతంలోకి అడుగిడుతున్నదని అన్నారు. ఈ శుభ సందర్భంగా ఉపాధ్యాయులు, మేధావులు, ప్రభుత్వ విద్యా రంగ శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కిష్టయ్య, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మృత్యుమ్ జయరాజు, జిల్లా కార్యదర్శులు అజయ్, కిష్ట్యానాయక్, కృష్ణయ్య, జిల్లా కమిటీ సభ్యులు శంకర్,జి. జయంతి, కతలయ్య, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్

- జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి



మహబూబ్ నగర్ : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తదితర డిమాండ్లతో చేపట్టిన చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ భారీ సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు తరలిరావాలని జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి కోరారు. గురువారం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో సీపీఎస్ నాయకులు పాల్గొని పాత పెన్షన్ సాధన సంకల్ప సాకార సభకు చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ అని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయు లం దరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను భారీగా విజయవంతం చేయాలని కో రారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రామ్ కిషన్ మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.ఎం చంద్ర కాంత్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,ఆర్ఎం లక్ష్మణ్ పటేల్, మెడికల్ హెల్త్ సంఘ నాయ కులు సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీపీఎస్ సంఘం నాయ కు లు వెంకటేష్, రమ నాయుడు, సతీష్ , నర్సింగ్ సుపరెండెంట్ అల్బిన , హెడ్ నర్స్ శాంతా భాయ్, కరుణ, నీలిమ, నర్సులు పాల్గొన్నారు.



కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్రట్రేడ్ యూనియన్స్ పిలుపుమేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి తహసీల్దార్ కార్యాలయంఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనాలు రూ.న26 వేలు చెల్లించాలన్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కారు చౌకకు కార్పొరేట్లకు దారతత్వం చేస్తున్నారని వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మానిటేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పనికి నిధులు తగ్గించాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు వర్తింపజేయాలని రిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటి పేద ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయని, నిత్యవసర ధరలు 200 శాతం పైగా పెరిగాయని తెలిపారు. కార్మిక ప్రజావ్యతిరేక విధానాలనునిరసిస్తూ మహా పడావ్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించామని తెలిపారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్స్, గ్రామ పంచాయతీ కార్మికులు , సీఐటీయూ నాయకులు నందిమళ్ల రాములు, యాదగిరి, కుమార్, బుచ్చమ్మ, విజయలక్ష్మి, భగ్యమ్మ, బాల కిష్టమ్మ పాల్గొన్నారు.

మహా పడావ్ ..



ఆత్మకూర్: ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహా పడావ్ ధర్నా కార్యక్రమాలు కార్మిక సంఘ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆత్మకూరు మండల కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ.. దేశవ్యా ప్తంగా ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన వ్యతిరేకిస్తూ కార్మికుల పరిష్కారం కోరుతూ ఈరోజు నిరసన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహ సీల్దార్ చాణక్యకు అందజేశారు. అమరచింతలో పట్టణంలోని మండల తహసీ ల్దార్ కార్యాలయం ముందు జరిగిన మహాపడా నిరసన కార్యక్ర మంలో సీఐటీ యూ జిల్లా అధ్యక్షుడు ఎం ప్రభాకర్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ ,జిల్లా బీడీ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ బుచ్చన్నలు మాట్లాడారు. దేశమంతా ప్రజలంతా బీజేపీ దుష్టపాలనపై పోరాడాలని, కార్మి కుల హక్కులు,చట్టాలని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్ర మాల్లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీహరి , ఐఎఫ్టీయూ నాయకులు ప్రసా దు, ఏఐటీయూసీ నాయకులు మోష , సీఐటీయూ నాయకులు దామోదర్, సీఐ టీయూ జిల్లా నాయకులు నాగేంద్రమ్మ, మంజుల ,రేణుక, సంధ్య ,ప్రేమ్ కు మార్, తిరుమలేష్ ,వెంకటేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి : సీఐటీయూ

మదనాపురం : కేంద్రప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శారద ఆరోపించారు. గురువారం మదనాపురం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ అబ్రహం లింకన్‌కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు అనసూయమ్మ, కార్యదర్శులు నీలిమ, కవిత, విజయలక్ష్మి, తారమ్మ, గంగ, జ్యోతి, సువర్ణ, మౌలాన్ బీ,రేష్మ, సుజాత పాల్గొన్నారు.

మహాపడావ్ విజయవంతం..



పెబ్బేరు : కేంద్ర కార్మిక, సంఘాలు దేశవ్యాప్తంగా మహా పడావ్ 10న పెబ్బేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అందులో భాగంగా గురు వారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి జి రాధా అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న 40 కోట్ల మంది అసంఘటిత కార్మిక వర్గం, ఐదు కోట్ల మంది సంఘటిత, ఉద్యోగ, కార్మిక వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నారు. జీతాలు పెంచలేదు, ఉద్యోగ భద్రత లేకుండా, ఉపాధి లేకుండా చేయడానికి పూనుకోవడం సిగ్గుచేటు అన్నారు. బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను పెట్టుబడుదారులకు, కార్పొరేట్ శక్తులకు ఉపయోగంగా పడేవిధంగా నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక వర్గ గొంతుపై కత్తిని వేలాడదీసిన నరేంద్ర మోడీ దుర్మార్గమైన పాలనపై తిరగబడాలన్నారు. బీజేపీ ప్రభుత్వంపై కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరించడం వల్ల ఉద్యోగ భద్రత కరువైందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులు, రైతుల సమస్యల పరిష్కరించకుండా దేశంలో హిందూ, ముస్లింస్ క్రిస్టియన్ల పేరుతో మత ఘర్షణలు సృష్టించి మణిపూర్, హర్యానాలో ,ఢిల్లీ ప్రాంతాల్లో మానవుల మరణానికి కారణమైనది అన్నారు. దేశ ప్రజలంతా బీజేపీ దుష్టపాలనపై పోరాడాలని, ప్రత్యేకంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కుల్ని, చట్టాలను కాపాడుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. గత 34 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చేస్తే సమ్మె సందర్భంగా మంత్రి ఎడవల్లి దయాకర్ రావు,ప్రభుత్వ అధికారులు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రాములు,రాజు , భగ వంతు, అంగన్వాడీ యూనియన్ నాయకులు , మంజుల , ఉమా , నిర్మల , రాణి ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు చెన్నమ్మ, జ్యోతి, సువర్ణ పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

– మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పంట రుణ మాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు, కేజీ టు పీజీ ఉచిత విద్య, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్ రావు, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి, పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్రెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లవాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదయ్య బీరయ్య యాదవ్, మాజీ సర్పంచ్ లు గంగిరెడ్డి, బీచుపల్లి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, చక్ర వెంకటేష్, రఘునాథ్ రెడ్డి, చిన్నారెడ్డి, రవీందర్ రెడ్డి గోపి, మహేష్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

వనపర్తి : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 వసంతాలను పురస్కరించుకొని గురువారం టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం ఎదుట జండా ఆవిష్కరించారు. టీఎస్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు బక్కన్న జండా ఆవిష్కరించగా, పెన్షన్ దారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. రామన్నగౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రవిప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డీ. కృష్ణయ్య, కార్యదర్శులు బీ.వెంకటేష్, తిమ్మప్ప,జే. గంగన్న, ఎ. వెంకటేష్, తిరుమలేశ్, డి.రాము, అయోధ్య రాముడు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు



కొత్తకోట : అంగన్వాడీ, ఆశా, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో కొత్తకోట లోని ప్రభుత్వ హైస్కూల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ బాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు ,మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించి, పీఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు నెలకు 26 వేల రూపాయలు చొప్పున ఇవ్వాలని కోరారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను మధ్యాహ్నం భోజనం కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని అన్నారు. దేశ సంపదను స్వదేశీ విదేశాల గుప్త కంపెనీలకు తాకట్టు పెడుతుందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, కొండన్న, సత్య రెడ్డి, ప్రసాదు, జే భాగ్య, సావిత్రి ,మంజుల, సువర్ణ, సంతోష, పుష్ప, బుచ్చమ్మ, పాలెం మంజుల, వరలక్ష్మి, నిర్మల, శ్రీదేవి, రాణి, భాగ్యలక్ష్మి, ఉషా, మమత, అన్నపూర్ణ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసేవకులను ఉద్యోగులుగా గుర్తించిన ఘనత ప్రభుత్వానిదే

• రాష్ట్ర వ్యవసాయ , మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ- వనపర్తి

భూస్వామ్య వ్యవస్థ లో ఉన్న గ్రామ సేవకులు అనే అభ్యంతరకర పదాన్ని తొలగించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకం కల్పించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా బీ.అర్. ఎ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆయా ప్రభుత్వ శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసే ప్రక్రియ మొదలు కాగా వనపర్తి జిల్లాలో సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియామక ఉత్తర్వుల జారీ ప్రక్రియకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై వీ.అర్. ఎ లకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నియామక ప్రక్రియ అట్టహాసంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఎల్.అర్.యూపీ ద్వారా సంవత్సరం పాటు తెలంగాణ రాష్ట్రంలోని భూరికార్డులను శుద్ధి చేసి రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసిన తర్వాత గామ సేవకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వివిధ శాఖలకు కేటాయించడం జరిగిందని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఏమొస్తది, ఎందుకు అడుగుతున్నాము అని 2001 లో చాలా మందికి అర్థం కాలేదు అన్నారు. ఎన్నో ఉద్యమాలు, ఎన్నో అవమానాలు, బాధలు అనుభవించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, అది ఇలాంటి చారిత్రక రోజు కోసమే అని అభివర్ణించారు. వి.అర్. ఎ లను, ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయమని మంత్రి తెలిపారు.తెలంగాణలో ఉద్యోగాలు అత్యంత పారదర్శకంగా ఎలాంటి అవకతవకలు లేకుండా, రాజకీయ జోక్యం లేకుండా కేవలం ప్రతిభ ఆధారంగా మాత్రమే లభిస్తాయని తెలియజేశారు. ఈ రోజు రాష్ట్రంలో 23 వేల మంది వి.అర్. ఎ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శాఖలను కేటాయించి నియామక పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా జనాభా నిష్పత్తి ప్రకారముగ ఒకటి లేదా ఒకటిన్నర శాతం మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని, కానీ తెలంగాణలో 9.60 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులు అత్యధిక వేతనం పొందుతున్న రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం అని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యంత వేగంగా ఆర్థిక పురోగతి సాధిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. ఇప్పుడు వనపర్తి జిల్లాలో నియామక ఉత్తర్వులు పొందుతున్న వీ అర్. ఎ లకు శుభాభివందనములు తెలియజేస్తూ ఆగస్టు 19 న ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లా డుతూ ఈ రోజు 61 సంవత్సరాల కన్నా తక్కువ వయస్సు కలిగిన వీ.అర్. ఎ లకు శాఖలు కేటాయిస్తూ నియామక ఉత్తర్వులు జారీచేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాకు ఇతర జిల్లాలు సంగారెడ్డి నుంచి వచ్చిన 23 మంది, నాగర్ కర్నూల్ నుంచి 14 మంది కలుపుకొని 456 ఉన్నారని అందులో ఈ రోజు 444 మందికి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. 12 మందికి వివిధ కారణాలతో తాత్కాలికంగా పక్కన పెట్టడం జరిగిందన్నారు. త్వరలో వారికి సైతం నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. డిగ్రీ కలిగిన 93 మంది వీ.అర్.ఎ లకు జూనియర్ అసిస్టెంట్ తత్సమాన హెూదాలో నియామకం చేయగా 48 మందికి రికార్డు అసిస్టెంట్, మిగిలిన వారికి నాల్గవ తరగతి ఉద్యోగులుగ నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. నియామక ఉత్తర్వులు అందుకున్న వారందరూ ఈ రోజు వారికి కేటాయించిన శాఖల్లో జాయింగ్ రిపోర్టు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అత్యధికంగా 115 మందికి రెవెన్యూ శాఖకు కేటాయింపు జరుగగా తర్వాతి స్థానాల్లో ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు ఉన్నాయని తెలిపారు. నియామకం పొంది ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారందరూ తమకు వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిబద్ధతతో పని చేసి ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో పద్మావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, వి.అర్. ఎ లు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయండి :: కలెక్టర్



జోగులాంబ గద్వాల్ : జిల్లాలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్నీ పూర్తి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.

గురువారం నూతన ఐ డీ ఓ సీ సమావేశపు హాల్‌లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రావలసి ఉందని , అంతకంటే ముందుగా ఏర్పాట్లపై అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. పెరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నామని అందుకనుగుణంగా డయాస్, బ్యారికేడింగ్ ,సీటింగ్ ఏర్పాటు తో పాటు లోపల, వెలుపలికి వెళ్లే దారిని లెవెలింగ్ చేయవలసినదిగా ఆర్ అండ్ బీ అధికారికి సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలిసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలిసు బందోబస్త్ ఏర్పాట్లు చూడవలసిందిగా అడిషనల్ ఎస్ పీ కి సూచించారు. పట్టణమంతా శుభ్రంగా ఉండేలా చూడాలని, రోడ్ల వెంట ముళ్ల పొదలను తొలగించాలని, పెరేడ్ గ్రౌండ్‌లో వాటరింగ్ చేయాలని, అందరికి తాగు నీరు ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. పలు రంగుల పూలతో డయాస్ ను అందంగా అలంకరించాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, ముఖ్యఅతిథికి జిల్లాలో జరుగుచున్న అభివృద్ధి పనులపై ప్రసంగం రూపొందించవలసినదిగా కోరారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అతిధులను ఆహ్వానించాలని , ఇన్విటేషన్ కార్డు రూపొందించాలని, ఓవరాల్ గా అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన పనులను పూర్తి చేసేలా, వేడుకలు విజయవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించవలసినదిగా ఆర్.డీ.ఓ. చంద్రకళకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు ఐదు కు మించకుండా చేసి సిద్ధంగా ఉంచుకోవలసినదిగా కోరారు. అనంతరం ప్రభుత్వం ఆదేశాల మేరకు వీఆర్ఎ లను రెగ్యులరైజ్ చేయడం జరిగిందని, శాఖలలో ఉన్న ఖాళీల ప్రకారం వివిధ శాఖలకు నియమించడం చేస్తున్నామన్నారు. ఆఫీస్ సబోర్డినేట్ , రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, వాచేమేన్, క్యాటగిరి వారిగా అల్లోట్ చేయడం జరిగిందని అన్నారు. రేపు మధ్యాహ్నం 2.30 గంటలకు వ్యవసాయ శాఖ మంత్రి గారి చేతుల మీదుగా కె ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఆర్డర్ కాపీ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మండలం వారిగా కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వారి విద్యా అర్హత, మండలం అన్ని చూసుకొని ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్ పీ ఎస్. రవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన అంబులెన్స్ ప్రారంభం





గట్టు : మండల కేంద్రానికి కేటాయించిన 108,102 అంబులెన్స్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జెండా ఊపీ ప్రారంభించారు. ఎంపీపీ , జెడ్పీటీసీలు డాక్టర్ ఎమ్మెల్యేకి పుష్ప గుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అంబులెన్స్‌ను ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సహకారంతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి హరీష్ రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో గట్టు మండలం ప్రజల ఆరోగ్యం కోసం ప్రజలు ఆరోగ్య పదమైన ఎలాంటి ఇబ్బంది పడకుండా ఏదైనా ప్రమాదం గురైతే వారికి ఆసుపత్రికి వెళ్లే విధంగా అంబులెన్స్‌ను కేటాయించడం జరిగిందన్నారు. అంబులెన్స్ లో అన్ని ఆధునీకరణమైన అన్ని వసతులతో రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం టెక్నాలజీ ప్రకారం అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన పరికరాలతో హై టెక్నాలజీతో అంబులెన్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజల్లోకి అందుబాటులో తీసుకు రావడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, మండలం బీఆర్ఎస్ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ నెంబర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, మండల కో ఆప్షన్ నెంబర్ , బీఆర్ఎస్ నాయకులు బజారి,రామా ంజనేయులు ,రాము, గోవిందు, వీరేష్ గౌడ్, తి మ్మప్ప, మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, వైద్యులు , ఏఎస్ఎంలు, వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి హాజ రై అన్ని శాఖల అధికారులు మండలంలోని నివేదికలపై సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, టాక్టర్స్, వాటర్ ట్యాంకర్ ఇలా అన్ని విధాలుగా గ్రామాలకు కావలసిన వసతులను కల్పించి గతంలో గత ప్రభుత్వాలు చేయలేని పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని విధాల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ దాదాపుగా అన్ని గ్రామ పంచాయతీలలో వసతులను దాదాపుగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.స్థానిక సంస్థల అభివృద్ధిలో రాష్ట్రంలో గద్వాల పేరు రెండు, మూడు స్థానాల్లో రావ డం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం, దళిత బంధు పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, మండలంలోని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను సద్విని యోగం చేసుకునే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ , ఎంఏడీవో చిన్నయ్య , డిప్యూటీ తహసీల్దార్ రాజు , జెడ్పీటీసీ బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, అధికారులు పాల్గొన్నారు.


కార్మిక కోడ్‌లను రద్దు చేయాలి

• సీపీఎం జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



నారాయణపేట టౌన్ : పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నిటిని మార్చి 4 కార్మిక కోడ్ లను తీసుకొచ్చిందని ఇవి అమలు అయితే కార్మికులు బానిసత్వం లోకి నెట్ట వేయబడతారని సీపీఎం జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి, సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథ పార్టీ జిల్లా కార్యదర్శి బీ రాము అన్నారు. కార్మిక, కర్షక జాతీయ సంఘాల పిలుపుమేరకు గురువారం మహాపడావ్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి నరసింహ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శి , సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్య దర్శి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక కోడ్‌లు అమలులోకి తీసుకొని వస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ప్రైవేటీకరణ విధానాలు కార్మికులకు,ప్రజలకు నష్టదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యాదగిరి ప్రగతిశీల కు రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కిరణ్ పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు జయ కార్యదర్శి సౌజన్య క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు కాశీనాథ్ జిల్లా ఉపాధ్యక్షులు డి కృష్ణయ్య ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షులు బాలమణి ఆశ పిఎస్సి నాయకులు విజయలక్ష్మి అనురాధ బాలనర్సమ్మ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య తిప్పమ్మ తిరుపతమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటప్ప పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే మానసిక వికాసం : ఎంఈఓ



అలంపూర్ : విజ్ఞానం, వినోదంతోనే విద్యార్థులకు మానసిక వికాసం లభిస్తుందని, అందుకు సాంస్కృతిక కార్యక్రమాలు వారికి దోహదపడతాయని ఎంఈఓ ఆర్. అశోక్ కుమార్ తెలిపారు. అల్లంపూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ (హెచ్ డబ్ల్యు) లో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హై స్కూల్ విద్యార్థులకు గురువారం దేశభక్తి పైన పాటల పోటీ, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల గురించి తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో సమాజంలో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను చదువుకొని ఉన్నత చదువుల్లో రాణించాలన్నారు. మూఢనమ్మకాలను విడనాడి సైన్సు ద్వారా విజ్ఞానాన్నిసంపాదించుకోవాలన్నారు.విద్యార్థులకు దేశభక్తిని పెంపొందించేందుకు పిఎన్ఎం కళాకారులు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వ హి ంచడం అభినంద నీయ మన్నారు. మొత్తం 31 మంది విద్యార్థులు ఈ పో టీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు ఎంఈఓ బహుమతులను అందజేశారు. బహుమతుల దాత రిటైర్డ్ తెలుగు పండితులు ఈ. వెంకట్రామయ్య శెట్టికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అలీ అక్బర్, ఆశన్న, సహాయ కార్యదర్శి జి రాజు, జిల్లా నాయకులు జీకే ఈదన్న, వెంకటస్వామి, వలి ఉపాధ్యాయులు మాబుసాబ్, బైరోజి రాజశేఖర్, సుశీలమ్మ, జాన్సన్, రాజశేఖర్, శ్రీధర్, వనజ, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల : గృహ లక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. దరఖాస్తుల విషయంలో ప్రతిపక్షాలు, చేసే అసత్య ప్రచారాలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇండ్లులేని నిరుపేదల కోసం ఖాళీ స్థలం ఉండి సొంత ఇల్లు కట్టుకోవడానికి రు.3 లక్షలు ఆర్థిక సహాయం అందించే గృహలక్ష్మి కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసే విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తుదారులు మండల ఎంపీడీవో గారికి ధరఖాస్తులు పంపించవచ్చు. ఇది నిరంతర ప్రక్రియ మన గద్వాల నియోజకవర్గానికి ప్రస్తుతం మొదటి దశలో 3వేల ఇండ్లు పూర్తయిన తర్వాత రెండో దశలో ఇచ్చే గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇండ్లు లేని పేదలు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదని, దశల వారీగా అర్హులైన పేదల ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి అమలు చేస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : యూఎస్‌పీసీ

వనపర్తి : సుదీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది.యూఎస్ పీసీ పిలుపు మేరకు ఈ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పాలిటెక్నికల్ ఆవరణంలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. పీఆర్సీ కమిటీ వేయాలని, ఐఆర్ మంజూరు చేయాలని, సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని , ఎన్ ఈ పీ- 2020 రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలని, దీర్ఘకాలిక పెండింగ్లో ఉన్న జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్మెంట్, సరెండర్ పెండింగ్ బిల్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్, డీటీఎఫ్ ఉపాధ్య సంఘాల నేతలు కేయేసోఫ్, ఎస్. రవి ప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య సీ.మద్దిలేటి, బీ. శ్రీనివాసులు, శివారెడ్డి, రాజారాంప్రకాష్, బీ. వెంకటేష్, తిమ్మప్ప, బక్కన్న, వెంక టేశ్వర్లు, ఐ. నారాయణ, నరసింహ, జే.గంగన్న, శివరాజు, డీ. రాము, ఎం.శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై పట్టించుకోని ఏఈ

– టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాష

వనపర్తి : వనపర్తి పట్టణంలో గత మూడు నెలల నుంచి గృహ అవసరాల నిమిత్తం విద్యుత్‌కోత ఉండడంవల్ల ప్రజలు, విద్యార్థులు ,దుకాణదారులు , మీసేవ సెంటర్లు , ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అయినా విద్యుత్ శాఖ ఏఈ పట్టించుకోవడంలేని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరెంటు రాత్రి, పగులు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో ప్రజలకు తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వనపర్తికి కొత్తగా వచ్చిన విద్యుత్ ఏఈ తులసి విద్యుత్ కోతలపై పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. వల్లబ్ నగర్, బాలానగర్, పాత బజార్, మారెమ్మ కుంట, శ్వేతా నగర్, ఓల్డ్ యూకో బ్యాంక్ లైన్ పాన్గల్ రోడ్ లో విద్యుత్ అధికారులు ప్రజలకు సమాచారం ఇవ్వకుండా కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మంత్రి నిరంజన్ రెడ్డి వనపర్తి లో విద్యుత్ కోత పై విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఏఈని వనపర్తి టౌన్ నుంచి బదిలీ చేయాలని కోరారు.

గృహలక్ష్మికి 1794దరఖాస్తులు

మదనాపురం : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం లబ్ధి కోసం మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల ప్రజల నుంచి మూడు రోజులుగా గురువారం వరకు 1794 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ నాగేందర్ తెలిపారు. మొదటి రోజు 65, రెండవరోజు 718, మూడవరోజు1011దరఖాస్తులను కార్యాలయానికి అప్పజెప్పినట్లు సూచించారు. ప్రభుత్వం మేరకు ఉన్నత అధికారులు నేటి నుంచి కూడా ప్రజల ద్వారా దరఖాస్తులు తీసుకోమని ఆదేశిస్తే తీసుకుంటామని వెల్లడించారు.

ఉద్యోగ యాప్‌ను వినియోగించుకోండి

కొత్తకోట : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్వంత ఖర్చుతో ఆలన్న యువ ఉద్యోగ యాప్ ను ఏర్పాటు చేసి అనేకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. అందుకు సంబంధించిన యాప్ ను ఈ నెల 12వ తేదీన బీపీఆర్ గార్డెన్స్ లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్ లో ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన నోటిఫికేషన్లు ఎస్ఎస్సీ, రైల్వే, బ్యాంక్, ఎఫ్ సీ ఐ, నాబార్డ్, పోలీస్, సీ ఆర్ పీ ఎఫ్, బీ ఎస్ ఎఫ్, ఆర్మీ, పోస్టల్ ,నేవీ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, మండల రైతు సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు శ్రీనుజి, సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బాలనారాయణ, నెహ్రు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ

జోగులాంబ గద్వాల : జిల్లా రవాణా అధికారి పురుషోత్తం రెడ్డి, ఆర్టీవో నరసింహ స్వామి చేతులమీదుగా 12న చలో హైదరాబాద్ కార్యక్రమం కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి భీమన్న , టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి బీజాపూర్ ఆనంద్, సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల రాష్ట్ర సహాధ్యక్షుడు విష్ణు , సీపీఎస్ జోగులాంబ జిల్లా గద్వాల అధ్యక్షులు నాగరాజు, జిల్లా కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఫారెస్ట్ వాచర్ల కృతజ్ఞతలు



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్
అమ్రాబాద్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న వాచర్ల డిమాండ్ల కోసం అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ప్రభుత్వం దృష్టికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు తీసుకెళ్లిన సందర్భంగా గురువారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫారెస్ట్ వాచర్లు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖలో పనిచేస్తున్న వాచర్ల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, వారికి త్వరలోనే గొప్ప శుభవార్త వస్తుందని తెలిపారు.

12న ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్
అచ్చంపేట డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో శుక్రవారం ఎఫ్ఎల్ఎన్ శిక్షణ విరామం సమయమున హాజరై పాత పెన్షన్ సాధన కొరకై ఆగస్టు 12న హైదరాబాద్‌లో జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమంకు అచ్చంపేట డివిజన్‌లోని వివిధ పాఠశాలల సీపీఎస్, ఓపీఎస్ ఉపాధ్యాయులు వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ తప్పకుండా హాజరు కావాలని జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ పిలుపునిచ్చారు. విరామ సమయంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు పరచాలని నిరసన తెలిపారు. 2లక్షల సీపీఎస్ ఉద్యోగుల భద్రత గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ఎలక్షన్ లోపే నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ మండలాల, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-తెలకపల్లి
రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక పద్ధతులను ఉపయోగించి పంటలు అధిక దిగుబడును ఎలా సాధించాలనే విషయంపై గురు వారం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థులు మండల పరిధిలోని రాకొండ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గ్రామ నమూనా పటం, కాలక్రమ పటం, పశువుల గణాంకం తదితర పటాలను వేసి రైతులకు పంటల మార్పిడి ఆవశ్యకత, నీటిపారుదల వనరులు, చెరువులు, కుంటలు, కాలువలు తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా క్షేత్ర పర్యటనలో పత్తి పంటను ఆశించే చీడపీడల నివారణ గురించి రైతులకు సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం



నవతెలంగాణ-వెల్దండ
అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట ఒక వరం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్దండ గ్రా మ యన్నం భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన సడమోని వెంక టేష్ పేరిట మంజూరైన రూ.36వేల చెక్కు, గొడుగు శ్రీనివాసులు పేరిట మంజూరైన రూ.25వేల చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్, గ్రామ వార్డు సభ్యులు వై.కృష్ణారెడ్డి, నాయకులు మట్ట నిరంజన్ గౌడ్, ఆనంద్, పిల్లి దేవేందర్, శేఖర్, అన్నపు వెంకటేష్ ముదిరాజ్, నాగయ్య ఉన్నారు.

మండలస్థాయి క్రీడలను ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో గురువారం విద్యార్థులకు రెండు రోజులపాటు మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీ లను స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ఆటలలో నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఆటలలో రాణించి గ్రామానికి, స్కూలుకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన విద్యార్థులకు సూచిం చారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ శశికళ, శివశంకర్, స్థానిక బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అకుల్, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు మద్దిలేటి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కుప్పగడ్డలో చోరీ..

నవతెలంగాణ-వెల్దండ
మండల పరిధిలోని కుప్పగడ్డ గ్రామానికి చెందిన జల్లెల శ్రీధర్‌కు చెందిన పాలు పితికే యంత్రాలు, దేశం రాంరెడ్డికి చెందిన ట్రాక్టర్ నాగళ్ళు, కొనుగురి జంగయ్య ట్రాక్టర్ బ్యాటరీ బుధవారం అర్ధరాత్రి చోరికి గురైనట్లు బాధితులు తెలిపారు. వ్యవసాయ పొలాలలో ఉన్న వ్యవసాయ పనిముట్లు, పాలు పితికే యంత్రం, ట్రాక్టర్ బ్యాటరీల విలువ సుమారు రూ.1లక్ష వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు. చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేసిన్నట్లు బాధితులు తెలిపారు.

నూతన తహసిల్దార్‌గా జేకే.మోహన్



నవతెలంగాణ-తిమ్మాజిపేట
తిమ్మాజిపేట నూతన తహసిల్దారుగా జెకె మమ్మోహన్ గురువారం పదవి బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ సరస్వతి సంగారెడ్డి జిల్లాకు బదిలీ కాగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న జెకె మోహన్ బదిలీపై తిమ్మాజిపేట కు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి తహసిల్దార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


బాలికపై అత్యాచారం

నవతెలంగాణ-ఊరుకొండ
మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన దళిత మహిళ తన కూతురు(15) బాలికపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మాయ మాటలు చెప్పి శారీరకంగా లొంగదీసుకొని అనుభవించగా గర్భం దాల్చిందని, విషయం తెలుసుకున్న కన్నతల్లి లబోదిబోమంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమ గోడు విన్నవించారు. గర్భం దాల్చిన విషయం తెలిసిన బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై లెనిన్ తెలిపారు. బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన కామాంధులను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఛలో హైదరాబాద్ విజయవంతం చేయండి.



నవతెలంగాణ-కందనూలు
సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాం డ్‌తో ఈనెల 12న నిర్వహిస్తున్న ఛోలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు వీర అమరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం కలెక్టరేటులో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగులందరూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాదు లో నిర్వహించే భారీ సభకు హాజరై పాత పెన్షన్ సాధనకై జరిగే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. సీఎం కేసీఆర్ ఈ సభ ద్వారా సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ఏఈఓ జిల్లా అధ్యక్షులు బాలస్వామి, కిషోర్లు పాల్గొన్నారు

అనుదినం... జనపక్షం
నవతెలంగాణ

నాగర్‌కర్నూల్
3
శుక్రవారం 11 ఆగస్టు 2023

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై ఆగస్టు 12న ధర్నా..!

కందనూలు : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని నూతన జాతీయ విద్యా విధానా న్ని రద్దు చేయాలనే తదితర డిమాండ్లతో దశల వారీ పోరాటంలో భాగంగా ఈనెల 12న జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్‌ల ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్‌శర్మ గురువారం ఒక ప్రకటనలో ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారి, వారి ఆర్థిక సామాజిక భద్రతకు గొడ్డలిపెట్టుగా మారిన సీపీఎసను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, సీపీఎస్ అమలుకు కారణమైన పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బేషరతుగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన జాతీయ విద్యా విధానం-2020 తిరోగమన విధానాలను ప్రోత్సహిస్తూ విద్యారంగాన్ని కార్పొరేటుపరం చేసేలా ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి విద్యలు, కులవిద్యల పేరిట ప్రవేశపెడుతున్న విధానాలు కేవలం పరిమిత ఫలితాలనే ఇస్తాయన్నారు. డిగ్రీలో వివిధ దశల్లో సర్టిఫికేట్ల పేరిట ప్రవేశపెడుతున్న కొత్త పద్ధతి పేద విద్యార్థులు డ్రాపౌట్లుగా మారి నాణ్యమైన జ్ఞానవంతమైన విద్యకు దూరం చేస్తుందన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు జూలై 1 నుండి అమలు చేసేలా కొత్త పీఆర్‌సీ కమీషన్‌ను వెంటనే నియమించాలన్నారు. అంతకు మునుపు ఐఆర్ ప్రకటించాలన్నారు. బకాయి పడ్డ డీఏలను మంజూరీ చేయాలనే డిమాండ్లతో యూఎస్పీసీ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, కోశాధికారి ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-పెంట్లవెల్లి
నోటిఫికేషన్ రద్దుచేసి, సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి రెండవ ఏఎన్ఎంలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16ఏళ్ల నుంచి సెకండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్నా నేటికీ పర్మనెంట్ చేయకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్టు, ఆన్‌లైన్‌లో, ఐహెచ్ఐపీ, డబ్ల్యూహెచ్‌సీ, అబాకర్స్, 32రికార్డులను ఆన్‌లైన్ చేస్తూ 24గంటలు పని చేస్తూ ఇబ్బందులకు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన గ్రామస్థాయిలో అనేక ఇబ్బందులను ఓర్చుకొని ప్రభుత్వానికి పేరు తీసుకొస్తున్న వారిని పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు.





గ్రామాల్లో వ్యాక్సినేషన్, ఎన్‌సీడీ, పీఎన్‌సీల విసిట్, టీబీ కేసులు, లెప్రసీ ప్రతినెల 100శాతం కావాలని పైఅధికారులు ఏఎన్ఎంలపై ఒత్తిడి చేస్తూన్నరన్నారు. తక్షణమే సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పండగ, వారంతాపు సెలవులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు సౌమ్య, చంద్రకళ, మంజుల, సుమిత్ర, వెంకటమ్మ, యశోద, సరళ, పుష్ప, వసుంధర, సుజాత, నిర్మల పాల్గొన్నారు.

బిజినేపల్లి : పాలెం పీహెచ్‌సీ దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి సెకండ్ ఏఎన్ఎంలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంల యూనియన్ జిల్లా కార్యదర్శి కృష్ణవేణి, సెకండ్ ఏఎన్ఎంలు సుగుణ, లక్ష్మి, సీఐటీయూ నాయకులు అశోక్ పాల్గొన్నారు.

వెల్దండ : ప్రభుత్వ ఆసుపత్రులలో 2వ ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని, అలాగే ప్రభుత్వం విడుదల చేసిన ఏఎన్ఎం పోస్టుల భర్తీ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ చేస్తూ వెల్దండ మండల 2వ ఏఎన్ఎంల అధ్వర్యంలో గురువారం వెల్దండ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఏఎన్ఎంల నిరసనకు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు తిరుపతమ్మ, పద్మ, పద్మావతీ, బాలమణి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని, వారిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని



ఏఎన్ఎంల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కొమ్ము హైమావతి అన్నారు. గురువారం తాడూర్ మండల కేంద్రంలోని పీహెచ్ దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి సెకండ్ ఏఎన్ఎంలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు కళావతి, అనురాధ, సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

గిరిజన హక్కులు కాపాడాలి

నవతెలంగాణ-కొల్లాపూర్
మండల కేంద్రంలో ప్రపంచ గిరిజన దినోత్సవ వారోత్సవాల సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం మాజీ రాష్ట్ర నాయకులు ఎం.దశరథం, నాగర్‌క ర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్‌లు గురువారం గిరిజన ఆదివాసి విద్యార్థులతో మాట్లాడుతూ గిరిజన జనాభా ప్రాతిపదికపై అనుభవిస్తున్న గిరిజన ఫలాలు 10శాతం రిజర్వేషన్‌లు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో గిరిజన హక్కులు కల్పించినప్పటికీ ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కేస్తున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితి గిరిజన జీవన విధానంపై విద్య, వైద్యం, భూమి ఉపాధి కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన పాలకులు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారానే సాధించుకుంటా మని, భవిష్యత్తులో అన్ని తెగలు ఐక్యంగా కొమరం భీమ్, బీర్సా ముండా సేవాలాల్ మహారాజ్ తాను నాయక్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపు నిచ్చారు. అటవీ సంరక్షణ 2023 చట్టాన్ని తీసుకొచ్చి గిరిజనులను అడవి నుంచి దూరం చేసే కుట్ర చేస్తున్నారన్నారు.



గిరిజన గ్రామపంచాయతీ హక్కులను కాల రాస్తున్నారని సర్వస్వం అడవి మీద జీవించి గిరిజనులకు అటవీ నుంచి దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. పెట్టుబడిదారులకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మమత, రిషిత, నందిని పాల్గొన్నారు.

కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త మహా పడావు

నవ తెలంగాణ-కందనూలు
కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త గురువారం మహా పడావు, జాతీయ సమ్మె జిల్లా కలెక్టర్ ముందు కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహా పడావు, కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శంకర్, ఐఎన్‌టీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తైలి శ్రీనివాసులు మాట్లాడుతూ 2015లో నరేంద్రమోడీ పార్లమెంటు ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కావడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 9ఏళ్ల కాలంలో కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేయడానికి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు. అందులో భాగంగా దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని ప్రైవేటుపరం చేసిందన్నారు. కనీస వేతన చట్టాలు, జీవోలు అమలు చేయకుండా రోజు వారి కనీస వేతనాన్ని రూ.175 నిర్ణయించడం కార్మికుల కష్టాన్ని దోచుకోవడమేనన్నారు. మరొకవైపు సుప్రీంకోర్టు 2017లో ఇచ్చిన సమాన పనికి సమాన వేతనాన్ని నిర్ణయించకుండా ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం విలువలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక రైతు విధానాలు విడనాడకపోతే కార్మికుల ఆగ్రహానికి గురిగాక తప్పదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ, శ్రీనివాసులు, కొత్త రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాల్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులు, నాగరాజు గౌడ్, జీపీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, టీఎస్‌బీసీఎల్, ఐఎంఎఫ్ఎల్, ఏఐటీయూసీ యూనియన్ జిల్లా నాయకులు శేఖరు, నాగయ్య, జీవన్, వెంకటయ్య, స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, వెంకటయ్య గౌడ్, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ -అచ్చంపేట
తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అనుచిత వాక్యాలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాటాడారు. బాలరాజు స్థాయినిమించి విమర్శించడం పద్ధతి కాదన్నారు. కేసీఆర్ కూడా కాంగ్రెస్ నుంచి వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. భారతదేశానికి మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గురువింద సమేత మాదిరిగా వ్యవహరిస్తున్నారన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గువ్వల బాలరాజు అచ్చంపేటకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అభివృద్ధిపై ప్రశ్నించినందుకు ప్రతిపక్ష నాయకులపై, కార్యకర్తలపై, ప్రజలపై అక్రమ కేసులు బనాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. తెలంగాణ ఉద్యమకారుడని చెప్పుకుంటున్న గువ్వల బాలరాజు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో ఎక్కడ ఉన్నాడురో చెప్పాలని సవాల్ విసిరారు. పేదల ఇండ్ల నిర్మాణం గృహలక్ష్మి దరఖాస్తులకు మూడు రోజులు గడువు ఇచ్చి మద్యం టెండర్లకు 15రోజులు అవకాశం ఇవ్వడం ఎంత దుర్మార్గమో అర్థమవుతుందన్నారు. పట్టణంలోని మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో అక్రమంగా సీఈవో అనుమతి లేకుండా ప్రైవేటు వ్యక్తులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ విషయము కోర్టులో కేసు పెండింగ్ ఉన్నప్పటికీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నిర్మాణం పనులు చేస్తున్నారని కాంగ్రెస్ అడ్డుకోవడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిందన్నారు. విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, అడ్వకేట్ రాజేందర్, మహబూబ్ అలీ, వెంకట్‌రెడ్డి, రామనాథం, రాఘవులు, చందు, ఖాదర్ ఉన్నారు.



వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా చేపట్టాలి

• జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి

నవతెలంగాణ-కందనూలు
2021-22 ఏడాదికి సంబంధించి 11వ వ్యవసాయ కమతాల గణన పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డి.భూపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. కలెక్టరేట్లో వ్యవసాయ కమతాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఓ మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని మూడు దశల్లో సర్వే జరపాలన్నారు. జిల్లాలోని వ్యవసాయ స్థితిగతులు తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి ప్రణాళిక సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పనకు ఈ గణన తోడ్పడుతుందన్నారు. వ్యవసాయ కమతాల వారీగా విస్తీర్ణం సాగుదారుల వివరాలు ఏఏ పం టలు పండిస్తున్నారు. నీటి వినియోగం సాగునీటి వనరులు తదితర వివరాలను సేకరించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15వ లోపు ఖచ్చితమైన వివరాలతో సర్వే పూర్తి చేయాలని ఆదేశిం చారు. సేకరించిన వివరాలను ప్రత్యేకంగా రూపొం దించిన agri census యాప్ ద్వారా smart phone వినియోగంతో అధికార సైట్లోకి అప్లోడ్ చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 358రెవెన్యూ గ్రామాల్లో 143 గణకులు 40మంది సూపర్వైజర్లు 20మండల వ్యవసాయ అధికారులు సర్వేలో పాల్గొంటారన్నారు. అనంతరం వ్యవసాయ గణన ఉద్దేశాలను, సర్వే పదాలను, నిర్వచనాలను అర్థాగణాంక శాఖ నుంచి వచ్చిన అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్ మల్లీశ్వరి, ఉప గణాంక అధికారులు జ్యోతి, సరస్వతి, మాస్టర్ ట్రైనర్లు పీపీటీ ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి, డివైఎస్ఓలు, ఎంపీఎస్ఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సారధ్యంలో అభివృద్ధి పథంలో గ్రామాలు : ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : గ్రామా ల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని పులిజాల గ్రామంలో రూ.70 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణలోని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తున్నాయన్నారు. అదేవిధంగా సాగునీటి కాలువ నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. త్వరలోనే గీరాయికుంటను నింపి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బల్మూరు : బీఆర్ఎస్‌తోనే గ్రామల అభివృద్ధి సాధ్యమైందని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని జినుకుంట గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. జినుకుంట నుంచి తుమ్మన్‌పేట మార్గంలో బ్రిడ్జి నిర్మాణం, గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు, గ్రామపంచాయతీ నూతన భవనం, ఆరోగ్య భవన నిర్మాణాలకు శంకుస్థాపన, క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ చేపట్టేందుకు రూ.1061.39కోట్ల టెండర్లకు నోటిఫికేషన్ వచ్చిందని, ప్రాజెక్టులు పూర్తయితే 57,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో సీపీసీఎస్ ఛైర్మెన్ జబ్బు నర్సయ్య యాదవ్, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ లక్ష్మీదేవమ్మ, నాయకులు గోపాల్ నాయక్, విష్ణుమూర్తి, సుదర్శన్, రాజు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఐక్యతగా పోరాడాలి

బిజినేపల్లి : మత్స్యకారులు ఐక్యతగా పోరాడి సంంఘటితం కావాలని మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు తుమ్మల అల్లోజు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని మత్సకార భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నుకున్న కారుకొండ గ్రామ మత్సకార సంఘం అధ్యక్షుడు దశరథం, కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు రాంబాబులను శాలు వాలుతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మత్స్యకారులు ఐక్యతగా పోరాడి చెరువులను కాపాడుకోవాలన్నారు. గ్రామాలలోని ప్రతి చెరువులు, కుంటలు నీటినిల్వ ఉన్న ప్రాంతాలు మత్స్యకారులకే హక్కులు ఉంటాయన్నారు. ఎవరైనా మత్సకారులపైకి దాడులకు పాల్పడితే చెరువులలో చేపలు పట్టనీయకుండా అడ్డుకుంటే అందరూ సంఘటితంగా పోరాడాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మత్సకారుడికి సభ్యత్వాలు చేయించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మస్కూ రి బంగారయ్య, ఉపాధ్యక్షులు సుప్పరి బాలస్వామి, మత్స్యకార మండల నాయకులు మిద్దె యాదయ్య, గంగన, ముని, కురుమయ్య, కంపెనీల శ్రీశైలం, శ్రీకాంత్ ఉన్నారు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ఊరుకొండ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఊరుకొండ బీఆర్ఎస్ ఆఫీసులో ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉరుకొండపేట సర్పంచ్ దండోద్కర్ అనితనాగోజి తల్లి భారతమ్మ దశదినకర్మలో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్, మండల కో-ఆప్షన్ సభ్యులు కలీం పాషా, ప్రెసిడెంట్ ధ్యాప వీరారెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దుబ్బ రవి, మండల, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు పోలే నరేష్, సర్పంచులు ఆంజనేయులు, బోయ లక్ష్మమ్మ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, ఉపసర్పంచ్‌లు పరశురాములు, భాస్కర్, మండల నాయకులు కొమ్ము శీను, వెంకటేష్, పోలే రాజశేఖర్, జాంగిర్, రఘుమరెడ్డి, కప్పెర శీను, కప్పెర ధర్మరాజు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల గోల..



బల్మూరు : గృహలక్ష్మి పథకం ద్వారా కొత్తగా ఇంటిని నిర్మించుకునేందుకు ప్రజలు ఎంతో ఉత్సాహం చూపుతున్నార నడానికి నిదర్శనం ఇదే. సర్టిఫికెట్ల జిరాక్స్ తీసేందుకు, గృహలక్ష్మి దరఖా స్తులు కావాలంటూ మీసేవ కేంద్రాల్లో ప్రజలు గోలగోలగా ఉండటమే..! గృహలక్ష్మి దరఖాస్తుకు గురువారం చివరి తేదీ అని ప్రకటించడంతో ఒక్కసారిగా మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో మండల కేంద్రానికి వచ్చారు. మీసేవ కేంద్రాలు, జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు జనంతో కిక్కిరిసిపోయాయి. కులం, ఆదాయం జిరాక్స్ కావాలని, కొత్తగా కులం, ఆదాయం తీసేందుకు దరఖాస్తు ఫారాలు కావాలని, పాస్‌పోట్ సైజు ఫోటోలు కావాలని, దరఖాస్తు రాయమని రకరకాలుగా జనం గోలగోలగా కనిపించారు. ఫారాలు నింపడం పూర్తయిన వారు తిరిగి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి జనం పోటీపడి దరఖాస్తులు ఇచ్చేందుకు గందరగోళం నెలకొన్నదని తహసిల్దారు కార్యాలయం సిబ్బంది తెలిపారు. గృహలక్ష్మి దరఖాస్తు చేసుకునేందుకు మరో వారం, పది రోజులు డేటు పెంచితే బాగుండని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇంత తక్కువ సమయంలో గృహలక్ష్మి దరఖాస్తులు చేసుకోవాలంటే సర్టిఫికెట్లు అన్ని లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. 3రోజులుగా గృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. గురువారం నాటికి మండలంలో మొత్తం దరఖాస్తులు 1700లు వచ్చాయని, ఇంకా దరఖాస్తులు 500కు పైగా రావచ్చని రెవెన్యూ అధికారులు తెలిపారు. గృహలక్ష్మి పథకం అర్హులైన వారిని గుర్తించి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వినోద్‌ను అభినందించిన ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : తెలంగాణలో ఇటీవల విడుదలైన ఎస్సై ఫలితాలలో ఉద్యోగం సాధించిన అచ్చంపేట మండలం ఐనోల్ గ్రామానికి చెందిన సభావాట్ వినోద్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు గురువారం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన వినోద్‌ను తల్లిదండ్రులకు, గ్రామానికి, అచ్చంపేటకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఎంపీపీ, మార్కెట్ కమిటి చైర్మన్‌లకు వినతి



కొల్లాపూర్ : మండల విద్యా వ్యవస్థకు కేంద్ర బిందువుగా ఉన్న కొల్లాపూర్ పట్టణంలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో అసౌకర్యంగా ఉందని, చినుకు పడితే చిత్తడిగా, వర్షం వస్తే చిన్నపాటి చెరువును తలపిస్తుందని, ముందరి భాగంలో సిమెంట్, కాంక్రీట్‌తో బెడ్డు వేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల కమిటి మండల పరిషత్ అధ్యక్షులు భోజ్య నాయక్, మార్కెట్ కమిటి చైర్మెన్ కిషన్ నాయక్‌లకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమస్యను గతంలో ఎవరూ తమ దృష్టికి తేలేదని, ఇప్పుడే తమ దృష్టికి తెచ్చినం దున పనులను వెంటనే చేపట్టి ముందరి భాగంలో బెడ్డు వేసి సౌకర్యంగా ఉండేటట్లు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల ప్రధాన కార్యదర్శులు రబ్బాని పాష, రాజేష్, కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు కురుమయ్య, బాలాజి నాయక్, జిల్లా నాయకులు శ్రీరాంనాయక్, రుక్మద్దీన్, రాముడు, హనుమంతు, వరప్రసాద్, యాదగిరి, మూర్తి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ఉప్పునుంతల : మండలం పరిధిలో దేవదారికుంట గ్రామానికి చెందిన మూడావత్ చాందీ మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు గురువారం వారి స్వగృహంలో పార్థివదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

యన్మన్‌బెట్ల తాండలో కాంగ్రెస్ నాయకుల బస



కొల్లాపూర్ : అఖిల భారత కాంగ్రెస్ ఆదేశాల మేరకు, రాష్ట్ర టీపీసీసీ ఆదేశాల మేరకు, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆదేశాల మేరకు ఆదివాసీ, గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకుని కొల్లాపూర్ మండలం పరిధిలోని యన్మన్‌బెట్ల తాండలో కాంగ్రెస్ నాయకులు బస చేశారు. అంతకు ముందు వారు తండాలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ గిరిజనులకు అందించి న సంక్షేమ పథకాలు అయిన 6శాతం రిజర్వేషన్, గిరిజనులు సాగుచేసుకున్న పోడుభూములకు పట్టాలు పంపిణీ, రైతులకు ఉచిత కరెంట్, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పన, అనేక సంక్షేమ పథకాల గురించి వివరించి గిరిజనులకు ఆదివాసి గిరిజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగనేని జగదీశ్వరుడు, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము యాదవ్, కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు కాంతారావు, మండల యువజన అధ్యక్షులు కాటం మౌలాలి, కొల్లాపూర్ టౌన్ యువజన అధ్యక్షులు కురుమయ్య, నాయకులు కర్నె చెన్నయ్య, నరసింహ, శంకర్, గోపాల్, కృష్ణ పాల్గొన్నారు.

గౌరారంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



తెలకపల్లి : మండల పరిధిలోని గౌరారం గ్రామంలోని ఏడో వార్డు లో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న నిధుల నుండి మంజూరైన రూ.10లక్షల వ్యయంతో గురువారం అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ చిన్న జంబులు తెలిపారు. గ్రామంలోని ఈడిగరామకృష్ణ గౌడ్ ఇంటి నుండి సున్నం అగ్గి రాములు ఇంటి వరకు, అగ్గి రాములు ఇంటి నుండి కాంపల్లి బుచ్చమ్మ ఇంటి వరకు పనులు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ ఏర్పాటు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ గోరటి వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచి ఏనుగ రామ్‌రెడ్డి, నాయకులు రాజేందర్ గౌడ్, లక్ష్మయ్య, రాజారెడ్డి, జంగయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, బాలస్వామి, నాగరాజు పాల్గొన్నారు.